క్లుప్తంగా

వైఎస్సార్ బీమా నగదు అందజేత



విస్సన్నపేట: బ్రెయిన్ స్ట్రోక్‌తో శనివారం మృతి చెందిన గుడ్ల వీరబాబు కుటుంబానికి వైఎస్సార్ బీమా కింద మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10 వేలను సోమవారం సర్పంచ్ సాధు పాటి నాగమల్లేశ్వరి చేతుల మీదుగా అంద జేసారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు లకుం పవన్, కోటి, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

ఎంపీడీఓకు సన్మానం



విస్సన్నపేట: స్వాతంత్ర్య దినోత్సవం సంద ర్భంగా ఉత్తమ సేవా పురస్కారం కింద పం చాయతీరాజ్, ఎంఆర్ఈజీఎస్ నుంచి రెండు ఉత్తమ అవార్డులను జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు చేతుల మీదుగా అందుకున్న ఎంపీడీఓ ఎస్. వెంకటరమణను ఎంపీపీ పిల్లి మెర్సీ వనజాక్షి, జెడ్పీటీసీ సభ్యుడు లోకేశ్వరరెడ్డి సోమవారం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ ఎస్.నాగమల్లేశ్వరి, కేడీసీసీబీ డైరెక్టర్ భూక్యా రాణి, వైస్ ఎంపీపీ రెడ్డిశ్రీనివాసరావు పాల్గొన్నారు.

దోమకాటుకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



నూజివీడు: ప్రజలు దోమకాటుకు గురికాకుం డా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, దోమల నివారణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని వైద్యాధికారులు కే సౌమ్య, సుష్మ, సాయిసుధ పేర్కొన్నారు. మలేరియా సబ్‌యూనిట్ ఆధ్వర్యంలో పీపీ యూనిట్, కోనేరుపేట, బంగినపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ దోమల నివారణ దినం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లా డుతూ దోమకాటు ద్వారా మలేరియా, చికెన్ గున్యా, మెదడువాపు వ్యాధి, బోదకాలు, డెంగీ వంటి వ్యాధులు వ్యాపిస్తాయన్నారు. దోమకాటు నుంచి ప్రతి ఒక్కరూ తమను తాము కాపాడుకోవడానికి ఇళ్ల పరిసరాల్లో మురుగునీటి నిల్వలు లేకుండా చూసుకోవాల న్నారు. కార్యక్రమంలో సబ్‌యూనిట్ అధికారి ఎం.యలమంద పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యం



భవానీపురం(విజయవాడపశ్చిమ): యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా వారిని ప్రోత్సహిస్తున్నామని సామాజిక కార్య కర్త రాయపూడి వెంకట్రావు తెలిపారు. కొం డపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంప ట్నం ఫెర్రి దుర్గా కాలనీ యువకులు క్రికెట్ పో టీల్లో కనబరిచిన ప్రతిభను గుర్తించిన ఆయన సోమవారం పోటీలో పాల్గొన్న రెండు జట్లకు క్రికెట్ కిట్లను అందజేశారు. ఆయన మాట్లాడు తూ యువత చదువుకుంటూనే వారికి ఇష్టమైన క్రీడలో శిక్షణ తీసుకుని రాణించాలన్నారు.

వృద్ధులను గౌరవించాలి


గంపలగూడెం: వృద్ధులను అందరూ గౌరవిం చాలని విశ్రాంత ఎంఈఓ వి.శేషిరెడ్డి తెలిపారు. గంపలగూడెం మండలం పెనుగొలనులో సోమవారం షిరిడీ సాయిబాబా సేవా కమిటీ ఆధ్వర్యంలో జాతీయ వృద్ధుల దినోత్సవం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కుటుంబ అభివృద్ధికి పెద్దలు ఎంతగా శ్రమించారనే విషయం గుర్తించి గౌరవించడంతో పాటు వారి బాగోగులను చూసుకోవాలని తెలి పారు. వివిధ రంగాలకు చెందిన వృద్ధులు మైసమ్మ, కోటయ్య, మంగమ్మ, సుందర్రావు, రుతమ్మ, లక్ష్మయ్య, వరమ్మ, చిన్న వెంకటే శ్వర్లును షిరిడీ సాయిబాబా సేవా కమిటీ సభ్యులు సన్మానించారు. న్యాయవాది ఎస్.శ్రీ హర్ష భరద్వాజ్, కమిటీ సభ్యులు సత్యనారా యణ, వెంకటేశ్వర్లు, యజ్ఞకృష్ణ పాల్గొన్నారు.

నేడు ఆలయాల్లో హుండీ కానుకల లెక్కింపు

తిరువూరు: దేవాదాయశాఖ ఆధీనంలోని తిరు వూరు దేవాలయాల్లో హుండీల కానుకలను మం గళవారం లెక్కించనున్నట్లు గ్రూపు ఆలయాల మేనేజరు వెంకటేశ్వర్లు తెలిపారు. తిరువూరు లోని శ్రీవేంకటాచలస్వామి, శ్రీరామలింగేశ్వరాల యం, శ్రీచంద్రమౌళీశ్వరాలయం, మునుకుళ్ల అం కమ్మ ఆలయాల్లో హుండీల కానుకలు లెక్కించను న్నట్లు పేర్కొన్నారు.

సున్నా వడ్డీ పథకంతో ఆర్థిక భవిత

ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు



ముసునూరులో గ్రామైక్య సంఘాల ప్రతినిధులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు

ముసునూరు: డ్వాక్రా అక్కచెల్లెమ్మలను అభివృద్ధి పథంలోకి నడిపిస్తూ, వారి ఆర్థిక భవితకు చేదోడు వాదోడుగా, ఆలంబనగా, నిజమైన ఆస రాగా, సున్నా వడ్డీ పథకం నిలుస్తోందని నూజి వీడు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు పేర్కొన్నారు. ముసునూరులో వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం కుంటం బాబు ఆధ్వర్యంలో జెడ్పీటీసీ సభ్యుడు వరికూటి ప్రతాప్ అధ్యక్షతన సున్నా వడ్డీ పథకం నాలుగో విడత మెగా చెక్కు పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. పథకం సృష్టికర్త ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి చిత్రపటానికి డ్వాక్రా అక్కచెల్లెమ్మలతో కలసి ఎమ్మెల్యే క్షీరాభిషేకం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు ఆర్థిక ఆసరా అందించి, లక్షాధికారులను చేసే ఈ తరహా పథకాలతో జగనన్న చరిత్ర సృష్టించార న్నారు. మండలంలో మొత్తం 1,470 సంఘాలకు చెందిన 14,706 మంది రూ.1,98,74,989 కోట్లకు అర్హత సాధించగా, ఆయా సంఘాలకు నగదు జమ చేసినట్లు పేర్కొన్నారు. మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు దువ్వూరి పద్మావతి, ఎంపీపీ రాపర్ల కృష్ణకుమారి, వైస్ ఎంపీపీలు రాజానాయన, గంగాధర్, వైఎస్సార్ సీపీ మం డల అధ్యక్షుడు ఎం.నాగవల్లేశ్వరరావు, ఎంపీడీఓ జి.రాణి పాల్గొన్నారు.

సంక్షేమ సామ్రాట్ వైఎస్ జగన్

చాట్రాయి: రాజకీయాలకతీతంగా పేదలకు సం క్షేమ పథకాలను అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి కావడం ఖాయమని నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు స్పష్టం చేశారు. చాట్రాయి హైస్కూల్లో సోమవారం వైఎస్సార్ సున్నా వడ్డీ చెక్కు పంపిణీ చేసిన కార్యక్రమంలో



చాట్రాయిలో చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్

ఆయన మాట్లాడారు. పేదల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి అయిన తొమ్మిది నెలల్లోనే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డికే దక్కిందన్నారు. సంక్షేమ పథకాలను చూసి తట్టుకోలేక సీఎం వైఎస్ జగన్‌పై ప్రతిప క్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మబోర న్నారు. కరోనా సమయంలో హైదరాబాద్‌లో దాక్కున్న వీరు ఓట్ల కోసం పాదయాత్రలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికలు దగ్గర పడుతుండడంతో అధికార దాహం కోసం అమలు కాని హామీలు ఇస్తున్న చంద్రబాబుని నమ్ముతారా అనడంతో 'నమ్మం.. మేము నమ్మం ' అని మహిళలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నాలుగున్న సంవత్సరాల్లో ఏ పథకమైనా ఆగిం దా అని అనడంతో 'ఆగలేదు' అని మహిళలు నినాదాలు చేశారు. అనంతరం 12,432 మంది మహిళలకు రూ.1.50 కోట్ల చెక్కుని అంద జేశారు. కార్యక్రమంలో ఏపీ కో–ఆపరేటివ్ యూనియన్ రాష్ట్ర చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పుచ్చకాయల సుబ్బారెడ్డి, చల్లగుళ్ల జగన్‌మోహనరావు, పీఏసీ ఎస్ చైర్మన్ చెలికాని బాబ్జీ, ఎంపీడీఓ దుర్గా ప్రసాదు, తహసీల్దార్ విశ్వనాథరావు, ఏపీఎం అశోక్ మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు విస్సంపల్లి నిరోషా పాల్గొన్నారు.

సీఎం జగనన్న పాలనలోనే రైతుల సంక్షేమం

మైలవరం: వైఎస్సార్ సీపీ పాలనలోనే సహకార సం ఘాలు(సొసైటీలు) బలోపేతం అయ్యాయని, ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో రైతుల సంక్షేమం సాధ్యమైందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. మైలవరం పీఏసీఎస్ త్రిసభ్య కమిటీ చైర్మన్‌గా పొందుగల గ్రామానికి చెం దిన సుంకర సత్యనారాయణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ రైతుల ఆర్థిక పరిపుష్టికి సొసైటీలద్వారా చేయూత ఇస్తున్నట్లు తెలిపారు. మై లవరం పట్టణం లో స్థానిక సొసైటీ ద్వారా దాదాపు రూ.1.5కోట్ల పంట రుణాలు (క్రాప్ లోన్లు), దీర్ఘ కా లిక రుణాలు (ఎల్‌టీ లోన్‌లు)ను సోమవారం చెక్కు ల ద్వారా రైతు లబ్ధిదా రులకు అందజేశారు. ఎమ్మె ల్యే మాట్లాడుతూ రైతు లతో పాటు వారి కుటుంబాలు ఆర్థిక పరిపుష్టికి సొసైటీల ద్వారా తక్కువ వడ్డీకి ఇచ్చే రుణాలు ఎంతో ఉపయోగకరమన్నారు. ముఖ్యమంత్రి జగన్ పాల నలో రైతులకు రుణమాఫీ, వడ్డీలేని పంట రుణాలు, ఉచిత విద్యుత్, వైఎస్సార్ జలకళ, రైతు భరోసా, పం టల బీమా, వైఎస్సార్ యంత్ర సేవ, శీతలీకరణ గిడ్డం గులు, గోదాముల నిర్మాణంతో పాటు ఆర్‌బీకేల ద్వారా అన్ని రకాల సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. రైతే రాజు, రైతు లేనిదే రాజ్యం లేదు అన్న నానుడిని జగనన్న నిజం చేశారని అన్నారు. ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్యనారా యణరెడ్డి, జీ.కొండూరు కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ రాంబాబు, మైలవరం, ఇబ్రహీంప ట్నం ఎంపీపీ ఇస్లావత్ ప్రసన్నరాణిస్వామి, పాలడుగు జ్యోత్స్న, రెడ్డిగూడెం జెడ్పీటీసీ సభ్యుడు విజయభా స్కరరెడ్డి, మైలవరం జెడ్పీటీసీ సభ్యుడు ఎస్.తిరుప తిరావు, సర్పంచ్ మంజుభార్గవి, మైలవరం జమీం దారు ఎస్వీ నివృతరావు, జే.గంగాధరరావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జీ వెంకట్రావు, ప్రముఖ సీఏ సుంకర అక్కయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.



రైతులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్

నేటితో ముగియనున్న వేణుగోపాలస్వామి ట్రస్ట్ బోర్డు పదవీకాలం



నెమలి శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానం

నెమలి(గంపలగూడెం): గంపలగూడెం మండలం నెమలి వేణుగోపాలస్వామి ఆలయం ట్రస్ట్‌బోర్డు పదవీకాలం మంగళవారంతో ముగుస్తుందని సహాయ కమిషనర్ డి. శ్రీరామవరప్రసాదరావు సోమవారం తెలిపారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల సరిహద్దున ఉన్న ఈ ఆలయం టర్నోవర్ సుమారు రూ. 3కోట్లుతో ఉండగా, 6ఏ కేడర్ దేవస్థానంగా ఉన్న ఆలయంలో నూతన పాలకవర్గం ఏర్పాటుపై ఉత్కంఠం నెలకొంది. తిరువూరు ఎమ్మెల్యే కే రక్షణనిధి సిఫార్సు మేరకే పాలకవర్గం ఏర్పడే అవ కాశం ఉండగా, ప్రస్తుతపాలకవర్గాన్ని మళ్లీ కొనసా గిస్తారా..? లేక కొత్తవారికి అవకాశం కల్పిస్తారా అన్నది సందిగ్ధం. సామాజిక వర్గాలను పరిగణలోకి తీసుకుని ట్రస్టుబోర్డు ఏర్పాటు చేస్తారన్నది ప్రచారం జరుగుతుంది. ఇప్పటికే ఒకరిద్దరూ తమకు చైర్మన్ పదవి కేటాయించాలని ఎమ్మెల్యేను కోరినట్లు తెలు స్తుంది. తిరువూరు నియోజకవర్గ పరిధిలో ట్రస్టు బోర్డు సభ్యులకు అవకాశం కల్పించాలని భక్తులు కోరుతున్నారు. కాగా రెండు సంవత్సరాల పదవీకా లంలో చైర్మన్ కావూరి శశిరేఖ, ఆరు గురు పాలకవర్గ సభ్యులు, ఎక్స్ అఫీషియో సభ్యులు, ప్రధాన అర్చ కులు తిరుగనరి గోపాలచార్యులు ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ఆలయంలో చోటు చేసుకు న్నాయి. రూ. 66 లక్షలతో 12 విశ్రాంతి గదులతో కూడిన శ్రీకృష్ణసదనము, కోనేరు నిర్మించే స్థలం చట్టూ ప్రహరీ గోడ ఏర్పాటు, రేకుల షెడ్డుగా ఉన్న గోశాలకు ఆర్సీసీప్లాంట్ ఏర్పాటు, స్ట్రాంగ్‌రూము నిర్మాణం, పవళింపుసేవ అద్దాల మందిరం మరమ్మ తులు, రెండు చోట్ల రేకుల షెడ్ల నిర్మాణం, ఈ పాలక వర్గం హయాంలో కొనసాగించారు. అష్టోత్తర శత దీపా లంకరణ సేవను ప్రారంభించారు.

రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

సీఐ రాజులపాటి అంకబాబు



రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న రూరల్ సీఐ అంకబాబు

నూజివీడు: రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని, లేనిపక్షంలో చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుం టామని రూరల్ సీఐ రాజులపాటి అంకబాబు హెచ్చరించారు. మండలంలోని రౌడీషీటర్లకు సోమవారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐ మాట్లా డుతూ చట్టవ్యతిరేక కార్యక్రమాలకు దిగితే పీడీ యాక్ట్ అమలు చేస్తామని, అవసరమైతే జిల్లా బహి ష్కరణ సైతం చేయడం జరుగుతుందన్నారు. ఘర్ష ణలు, గొడవలు వంటి వాటి జోలికి వెళ్లకుండా కుటుంబ సభ్యులతో ప్రశాంత జీవనం సాగించాల న్నారు. రాబోయే రోజులన్నీ ఎన్నికల హడావిడి ఎక్కువగా ఉంటుంది కాబట్టి రౌడీ షీటర్లందరూ వారానికోరోజు వచ్చి పోలీస్‌స్టేషన్‌లో సంతకాలు చేయాలన్నారు. దూరప్రాంతాలకు గాని, ఇత ప్రాం తాలకు గాని వెళ్లేటప్పుడు తప్పనిసరిగా సమా చారం ఇచ్చి వెళ్లాలన్నారు. సత్ప్రవర్తనతో మెలిగితే రౌడీషీట్లను తొలగించే అవకాశం ఉంటుందన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య

పాయకాపురం(విజయవాడరూరల్): ఆర్థిక ఇబ్బం దులతో యువకుడు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శాంతినగర్‌లో చోటుచేసుకుంది. షేక్ సమీర్ (21) భవానీపురంలోని ఓ ప్రైవేటు కంపె నీలో పనిచేస్తున్నాడు. గత నెలలోనే నిఖిత అనే యువ తిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. అప్పటి నుంచి వాంబే కాలనీ హెచ్2 బ్లాక్–22లో నివాసం ఉం టున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో తన కుమారుడు ఆది వారం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని మృతుడి తల్లి షేక్ సబిహా పోలీసులకు ఫిర్యాదు చేసింది. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు కృషి

ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు



సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే వెంకట ప్రతాప్ అప్పారావు

నూజివీడు: పేదలకు కార్పొరేట్ వైద్యం అందించేం దుకు గాను వైద్యఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిధులను విడుదల చేసి వారిని ఆదుకుంటున్నారని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. నూజివీడు పట్టణం, ముసునూరు, ఆగిరి పల్లి, చాట్రాయి, నూజివీడు మండలాలకు చెందిన 13 మంది పేదలకు వైద్యఖర్చుల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ నుంచి విడుదలైన రూ.16.20 లక్షల విలువైన చెక్కులను సోమవారం ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒకవైపు వైఎస్సార్ ఆరోగ్యశ్రీ అమలు చేస్తూనే మరోవైపు సీఎంఆర్ఎఫ్ ద్వారా పేదలకు వైద్యసేవలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుం టోందన్నారు. కార్యక్రమంలో నాయకులు సుబ్బా రెడ్డి, కొమ్మూరు సర్పంచ్ ఏసుబాబు, ఎంపీటీసీ సభ్యుడు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

వ్యవసాయానికి మరింత ఊతమిద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయాధికారి మధుమోహన్

ముసునూరు: వ్యవసాయ పరికరాలు, ఎరువులు రైతులకు సకా లంలో అందేలా సమగ్ర కృషి చేసి, వ్యవసాయానికి మరింత ఊతమిద్దామని వైస్ ఎంపీపీ కె.రాజానాయన పిలుపునిచ్చారు. ఎంపీడీఓ జి.రాణి ఆధ్వర్యంలో ఎంపీపీ ఆర్.కృష్ణకుమారి అధ్య క్షతన సోమవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అధికారులు తమ శాఖల పనితీరు, ప్రణాళిక లను వివరించారు. వ్యవసాయాధికారి ఎస్.మధుమోహన్ మాట్లాడుతూ మండలంలో పచ్చిరొట్ట విత్తనాలు, పంట విత్త నాల పంపిణీలో నూరుశాతం విజయం సాధించామన్నారు. అన్ని ఆర్బీకేల్లో రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచామ ని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా 50 శాతం సబ్సిడీపై ట్రాక్టర్లు మంజూరు చేస్తున్నట్లు సామాజిక మాధ్యమాల్లో వస్తున్న కథనాల్లో వాస్తవం లేదని, అలాంటి పుకార్లను నమ్మవద్దని రైతులకు సూచించారు. వైద్యాధికారి కరీముల్లా మాట్లాడుతూ యుక్త వయస్సు బాలికల్లో రక్తహీనత లేకుండా నివారించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, దీనిని విజయవంతం చేయడా నికి అందరూ సహకరించాలని కోరుతూ, విధివిధానాలను వివ రించారు. జలజీవన్ మిషన్ పథకం ద్వారా అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, అధికారుల సహకారంతో నూరుశాతం తాగునీటి సౌకర్యాలు కల్పించ డానికి చిత్తశుద్ధితో సమగ్ర కృషి చేస్తున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సత్యప్రసాద్ తెలిపారు. అన్ని గ్రామాలలో మోటార్లకు మరమ్మతులు చేయించి, పైపులైన్ల నిర్మాణాలను పునరుద్ధరి స్తున్నట్లు తెలిపారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు డా.వరికూటి ప్రతాప్, వైస్ ఎం పీపీ–2 గంగాధర్, మండల పార్టీ అధ్యక్షుడు ఎం.నాగవల్లేశ్వరరావు, డీటీ ఎమిలీ కుమారి, ఎంఈఓ సుబ్బారావు, పీఆర్ ఏఈ దుర్గాప్ర సాద్ పాల్గొన్నారు.

హర్‌ఘర్ జల్ గ్రామాలుగా సూరవరం, నర్సింగపాలెం



నర్సింగపాలెంను హర్‌ఘర్ జల్ గ్రామంగా ప్రకటిస్తున్న జలజీవన్ జిల్లా కో–ఆర్డినేటర్లు, సర్పంచ్ అనూష

నూజివీడు (ఆగిరిపల్లి): ఆగిరిపల్లి మండలంలోని సూరవరం, నర్సింగపాలెం గ్రామాలను హర్‌ఘర్ జల్ గ్రామాలుగా ఆయా పంచాయతీల సర్పంచ్‌లు గరికపాటి వీరవెంకటేశ్వరరావు, మొగదాటి అనూష ప్రకటించారు. ఇందులో భాగంగా సోమవారం ఆయా పంచాయతీ కార్యాలయాల్లో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్‌లతో పాటు వార్డు సభ్యులు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొని హర్ ఘర్ జల్ గ్రామాలుగా ప్రకటించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. గ్రామ నీరు, పారి శుద్ధ్య కమిటీ తాగునీటి సరఫరాను ఇకనుంచి పర్య వేక్షిస్తుందని, ప్రతి వ్యక్తికి రోజుకు 55 లీటర్ల శుద్ధి చేసిన జలాన్ని అందిస్తారని పేర్కొన్నారు. 15 రోజు లకోసారి తప్పనిసరిగా వాటర్ ట్యాంక్‌ను శుభ్రం చేసుకోవడంతో పాటు వాటర్ లీకేజీలు ఏమైనా ఉం టే వాటిని తక్షణమే సరిచేయించడం, నీటిని క్రమం తప్పకుండా క్లోరినేషన్ చేయించడం, నెలకోసారి పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలు, ఇళ్ల వద్ద ఉన్న కుళాయిల నుంచి శాంపిల్స్‌ను సేకరించి పరీక్ష చేయించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జలజీవన్ మిషన్ జిల్లా కో–ఆర్డినేటర్లు సిరిగిరి శ్రీని వాసరావు, అంగారకుల శ్రీనివాసరావు, పం చాయతీ కార్యదర్శులు హరితారాణి, సంగమయ్య, ఎంపీటీసీ సభ్యుడు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు

సబ్‌కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్



నూజివీడులో 'స్పందన' నిర్వహిస్తున్న సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్

నూజివీడు: 'స్పందన'లో వచ్చిన అర్జీల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని సబ్‌కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ హెచ్చరించారు. స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాల యంలో సోమవారం స్పం దన కార్యక్రమాన్ని నిర్వహిం చి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. మొత్తం 16 అర్జీలు రాగా వాటిని పరిష్కారం నిమిత్తం సంబంధిత అధికారులకు పంపారు. సమస్యలను త్వరి తగతిన పరిష్కరించాలని, ఏదైనా అర్జీ పరిష్కారానికి వీలు లేనప్పుడు అం దుకు గల కారణాన్ని అర్జీదారుడికి తెలపాలని సబ్‌కలెక్టర్ పేర్కొన్నారు. కార్య క్రమంలో డీఎల్‌డీఓ వెంకటరత్నం, జేడీఏ విద్యాసాగర్, ఏసీడీపీఓ నాగేశ్వరి, ఎస్సై జగ్జీవన్‌రావు, ఆర్అండ్‌బీ ఏఈ అశోక్ పాల్గొన్నారు.

'స్పందన'లో ఆరు దరఖాస్తులు



గంపలగూడెం తహసీల్దార్ కార్యాలయంలో అర్జీలు తీసుకుంటున్న అధికారులు

గంపలగూడెం: స్థానిక తహసీ ల్దార్ కార్యాలయంలో సోమ వారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆరు అర్జీలు వచ్చినట్లు ఎంపీడీఓ వై పిచ్చి రెడ్డి తెలిపారు. కార్యక్రమం లో తహసీల్దార్ బాలకృష్ణా రెడ్డి, ఎంఈఓ నరసింహా రావు, మండలస్థాయి అధికా రులు పాల్గొన్నారు.

23న గృహసారథుల సమావేశం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రక్షణనిధి

తిరువూరు: తిరువూరు నియోజకవర్గంలోని 75 సచి వాలయాల పరిధిలో గృహ సారథుల సమావేశాన్ని ఈ నెల 23వ తేదీన నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కే రక్షణనిధి తెలిపారు. సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గృహ సారథులకు, సచివాలయాల కన్వీ నర్లకు ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథ కాల గురించి వివరించేందుకు, బీమా పథకం వర్తింప జేసేందుకు నిర్ణయించినందున ఆయా అంశాలపై అవగాహన కల్పించడానికి సమావేశం నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలకు తిరువూరు మండలం, లక్ష్మీపురం మనోగార్డెన్స్‌లో నిర్వహించే సమావేశానికి రాష్ట్ర సచివాలయాల కన్వీ నర్ కే రవీంద్రరెడ్డి విచ్చేస్తున్నట్లు తెలిపారు. సమావే శంలో ఏఎంసీ చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, తిరువూరు, విస్సన్నపేట జెడ్పీటీసీ సభ్యులు యరమల రామచం ద్రారెడ్డి, లోకేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సమస్యలపై అదాలత్

ఇబ్రహీంపట్నం: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం కన్స్యూమర్స్ గ్రీవెన్సెస్ రిడ్రెసెల్ ఫోరం (సీజీఆర్ఎఫ్) సంస్థ ఆధ్వర్యంలో విద్యుత్ అదాలత్‌పై అవగాహన సదస్సు ఈ నెల 23వ తేదీన నిర్వహించను న్నట్లు విజయవాడరూరల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. ఇబ్రహీంపట్నం కార్యాలయంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జరిగే సదస్సులో సీజీఆర్ఎఫ్ చైర్మన్ ఎస్.విక్టర్ ఇమ్మాని యేలు, అధికారులు పాల్గొంటాని పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని జగ్గయ్య పేట, నందిగామ, మైలవరం (రెడ్డిగూడెం మండలం మినహాయించి) నియో జకవర్గాల గ్రామాల్లోని విద్యుత్ వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలపై రాతపూర్వక ఫిర్యాదుతో పరిష్కరించుకోవాలని కోరారు.

ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నూజివీడు: పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐలో వివిధ ట్రేడుల్లో ఖాళీగా ఉన్న సీట్లలో చేరేందుకు అర్హులైన, అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రధానా ధికారి దేవరకొండ భూషణం సోమవారం ఒక ప్రకట నలో తెలిపారు. ఈ నెల 22వ తేదీ ఉదయం 9 గంటల నుంచి 27వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఆన్‌లై న్‌లో సమర్పించిన దరఖాస్తు కాపీని ప్రింట్ తీసుకుని ఈ నెల 28వ తేదీలోగా ఏదైనా ప్రభుత్వ ఐటీఐలో అర్హ తకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకుని వెళ్లి వెరిఫికేషన్ చేయించుకోవాలని తెలిపారు. వెరిఫికే షన్ పూర్తయిన అభ్యర్థులు ఈ నెల 30న ఉదయం 9 గంటలకు నూజివీడులోని ప్రభుత్వ ఐటీఐలో నిర్వ హించే కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

రేపు వాక్ ఇన్ ఇంటర్వ్యూలు

లబ్బీపేట(విజయవాడతూర్పు): ప్రభుత్వ సిద్ధార్థ వైద్య కళాశాలలో గౌరవ వేతన విధానంలో సీనియర్ రెసిడెంట్స్ నియామకానికి బుధవారం వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ ఒక ప్రక టనలో తెలిపారు. వివరాల కోసం ww-w.rmc.-vj-a.i నలో చూడవచ్చన్నారు.